# వాస్తవం డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

గురువారం 04.06.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి (కె.ఆర్)


## కన్నెర్రజేసిన సింగరేణి కార్మికులు



10

## అత్యాధునిక వైద్య పరిశోధనల కేంద్రంగా
# హైదరాబాద్



- అవకాశాలను అందిపుచ్చుకునేలా... సవాళ్లను ఎదుర్కొనేలా "ఎకో సిస్టం" అభివృద్ధి
- బయో టెక్నాలజీ రంగంలోనూ గ్లోబల్ లీడర్‌గా తీర్చిదిద్దుతాం

వివరాలు 11లో

క్యాన్సర్, ఇతర అరుదైన రోగాలను నయం చేసే బయోలాజిక్స్, వ్యాక్సిన్లు, సెల్ అండ్ జీన్ థెరపీ వంటి అత్యంత అధునాతన వైద్య పరిశోధనలకు ప్రధాన కేంద్రంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దేందుకు ప్రణాళికా బద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. పరిశోధన దశ నుంచి కమర్షియల్ ప్రొడక్షన్ దాకా అవసర మైన అన్ని సదుపాయాలను ఒకే చోట కల్పించేలా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన "ప్రపంచ స్థాయి ఎకో సిస్టమ్"ను అభివృద్ధి చేసేలా సమగ్ర కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నామన్నారు.


THERANIMM BIOLOGICS

'థెరానిమ్ బయోలాజిక్స్' మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు




## పవన్‌కల్యాణ్‌ది ప్రజాద్రోహమే


### సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని



**హైదరాబాద్, జూన్ 3 :** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ తన రాజకీయ ప్రయోజనాల కోసం ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు చేయడం ప్రజాద్రోహమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విమర్శించారు. పవన్‌కల్యాణ్ పరిపక్వతలేని వ్యాఖ్యలు తెలుగు ప్రజల మధ్య అనవసర ఉద్రిక్తతలు సృష్టించేలా ఉన్నాయని మండిపడ్డారు. తెలంగాణ అవతరణ దినోత్సవం రోజునే వచ్చి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం వెనుక దాగి ఉన్న ఎజెండా ఏమిటో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన సీపీఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూంభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. రెండు రాష్ట్రాల మధ్య సోదర భావాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను ఖండించాలని కోరారు. ప్రొఫెసర్ నాగేశ్వర్‌పై అక్రమ కేసులను నిరసిస్తూ నేడు బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తామని కూనంనేని తెలిపారు.

## పోటీ పడాల్సింది అభివృద్ధిలో

### మీడియా సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబు



11

## బెట్టింగ్ వ్యాపారం ఎవరికీ 'మౌలిక హక్కు' కాదు

### ఆన్‌లైన్ గేమింగ్ బెట్టింగ్‌లపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

**ఢిల్లీ, జూన్ 3 :** ఆన్‌లైన్ గేమింగ్ బెట్టింగ్‌లపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నైపుణ్యంతో కూడిన ఆటలైనా సరే.. డబ్బులు పెట్టి బెట్టింగ్ కాస్తే రాజ్యాంగ రక్షణ ఉండదని న్యాయస్థానం తేల్చిచెప్పింది. ఆన్‌లైన్ బెట్టింగ్‌లను నిషేధిస్తూ తమిళనాడు, కర్ణాటక ప్రభుత్వాలు చేసిన చట్టాలు పూర్తిగా చెల్లుతాయని స్పష్టం చేసింది. ఆన్‌లైన్ జూదాలను నిషేధించే పూర్తి అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకే ఉంటుందని వెల్లడించింది. బెట్టింగ్ వ్యాపారం ఎవరికీ 'మౌలిక హక్కు' కాదని ధర్మాసనం తేల్చిచెప్పింది. దీంతో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులకు, గేమింగ్ కంపెనీలకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆన్‌లైన్ రమ్మీ, పోకర్ వంటి యాప్‌లలో డబ్బులు పందెంగా పెట్టడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పు పట్టింది. గతంలో రాష్ట్ర ప్రభుత్వాల నిషేధ చట్టాలను కొట్టివేస్తూ మద్రాస్, కర్ణాటక హైకోర్టులు ఇచ్చిన తీర్పులను సుప్రీంకోర్టు సమర్థించింది. రాజ్యాంగం ప్రకారం బెట్టింగ్, జూదం అంశాలపై చట్టాలు చేసే సర్వాధికారాలు రాష్ట్రాలకే ఉన్నాయని స్పష్టం చేసింది. ఆట ఆడటానికి నైపుణ్యం అవసరమైనప్పటికీ, దానిపై డబ్బుల పందేలు కాస్తే అది జూదం కిందకే వస్తుందని న్యాయస్థానం తీర్పునిచ్చింది. ఆన్‌లైన్ వ్యసనాల వల్ల యువత అప్పులపాలై, ఆత్మహత్యలు చేసుకుంటున్న సామాజిక పరిస్థితులను సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుంది. సమాజ హితం, శాంతిభద్రతల దృష్ట్యా ఆన్‌లైన్ గేమింగ్



ప్లాట్‌ఫారమ్‌లపై నిషేధం విధించడం సరైనదేనని న్యాయస్థానం సమర్థించింది. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల నిషేధానికి మార్గం సుగమమైంది. జస్టిస్ జేబీ పార్డీవాలా, జస్టిస్ ఆర్. మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం నుంచి ఈ చరిత్రాత్మక తీర్పు వెలువడింది.

## తెలంగాణ మా జాగీరే

### ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌పై గద్దర్ కుమార్తె వెన్నెల ఫైర్



**హైదరాబాద్, జూన్ 3:** ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యలకు గద్దర్ కూతురు, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల కౌంటర్ ఇచ్చారు. 'తెలంగాణ గడ్డ నిన్న మా అయ్యల జాగీర్.. ఈ రోజు మా జాగీర్.. రేపు మా బిడ్డల జాగీర్' అని స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్‌లో ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. సినిమా నటుడిగా, గద్దర్ అభిమానిగా పవన్ కల్యాణ్‌ను తాము అభిమానిస్తామని వెన్నెల తెలిపారు. అలా అని తెలంగాణ గురించి ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే ఊరుకునేది లేదని తేల్చిచెప్పారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పవన్‌కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను తెలంగాణ బిడ్డగా తాను తీవ్రంగా ఖండిస్తున్నట్టు చెప్పారు. ఎవరినీ బాధపెట్టకుండా, హింసించకుండా తనను తాను ఆత్మాహుతి చేసుకున్న శ్రీకాంతాచారినే తెలంగాణ ఆవిర్భావానికి సాక్ష్యమని పేర్కొన్నారు. పైసలు పంచితేనో, లాబీలు చేస్తేనో తెలంగాణ రాలేదని తెలిపారు.

## కర్ణాటక సీఎంగా డీకే ప్రమాణం

### డిప్యూటీ సీఎంగా పరమేశ్వర
### మంత్రులుగా 13 మంది
### ఖర్గే, సిద్ధూ వారసులకు చోటు

**బెంగుళూరు, జూన్ 3 :** కర్ణాటక కొత్త సీఎంగా ఆ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు మాజీ సీఎం సిద్ధరామయ్య, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కేరళ, హిమాచల్ ప్రదేశ్ సీఎంలు హాజరయ్యారు. 13 మంది మంత్రులుగా, సీనియర్ లీడర్ పరమేశ్వర ఉపముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. మే 28న సిద్ధరామయ్య రాజీనామా చేయగా.. 29న డీకే సీఎల్పీ నేతగా ఎన్నికైన సంగతి తెలిసిందే. మూడేండ్లు సిద్ధరామయ్య సీఎంగా పనిచేయగా.. ఇప్పుడు డీకే రెండేండ్లు పనిచేయబోతున్నారు. డీకే క్యాబినెట్‌లో పరమేశ్వర డిప్యూటీ సీఎంగా ఉన్నారు. ఇక మం



త్రులుగా కేహెచ్ మునియప్ప, కేజే జార్జ్, ఎంబీ పాటిల్, రామలింగారెడ్డి, సతీశ్ జార్కిహోలి, క్రిష్ణా బైరెగౌడ, ప్రియాంక్ ఖర్గే, యూటీ ఖాదర్, ఈశ్వర్ ఖండ్రే, యతీంద్ర సిద్ధరామయ్య, బైరతి సురేశ్, శరన్ ప్రకాశ్ పాటిల్‌లు ప్రమాణస్వీకారం చేశారు. ఖాదర్, యతీంద్ర మినహా మిగతా వారంతా సిద్ధరామయ్య ప్రభుత్వంలో మంత్రులుగా పనిచేసిన వారే. ఇక సిద్ధరామయ్య కుమారుడు యతీంద్ర, ఖర్గే కుమారుడు ప్రియాంక్ ఖర్గేలకు మంత్రి వర్గంలో చోటు దక్కింది.

## చల్లని కబురు.. 24 గంటల్లో కేరళ తీరానికి నైరుతి

### 8న తెలంగాణలోకి ప్రవేశించే అవకాశం
### ఇప్పటికే పలు జిల్లాల్లో మొదలైన వర్షాలు
### రాబోయే 3రోజులు భారీ వర్షాలు పడే చాన్స్
### హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి



**హైదరాబాద్, జూన్ 3 :** రాష్ట్ర ప్రజలకు వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పింది. నైరుతి రుతపవనాలు 24గంటల్లో కేరళ తీరాన్ని తాకనున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ నెల 6న రాయలసీమ, 8వ తేదీ నాటికి తెలంగాణకు చేరుకొనే అవకాశం ఉన్నట్టు తెలిపింది. దీని ప్రభావంతో తెలంగాణ, ఏపీలో ఇప్పటికే విస్తారంగా చిరుజల్లులు కురుస్తున్నాయని అధికారులు పేర్కొన్నారు. మంగళవారం ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలో కేంద్రీకృతమైన ఉపరితల చక్రవాక ఆవర్తనం బుధవారం బలహీనపడిందని, ఈ ప్రభావంతో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అకడకడ కురిసే అవకాశం ఉన్నట్టు పేర్కొన్నారు. గురు, శుక్రవారా ల్లో రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని తెలిపారు. రాష్ట్రంలో రానున్న నాలుగు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమంగా రెండు నుంచి నాలుగు డిగ్రీలు తగ్గే అవకాశం ఉన్నదని తెలిపారు. బుధవారం సూర్యాపేటలో అత్యధికంగా 44.8 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. శుక్రవారం రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో 40 నుంచి 50 కి.మీ వేగం కలిగిన ఈదురుగాలులతో కూడిన వర్షాలు కొన్నిచోట్ల కురిసే అవకాశం ఉన్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

# సిరిసిల్ల నెహ్రూ నగర్‌లో బడిబాట

వాస్తవం : సిరిసిల్ల

సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో బుధవారంఅప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా వార్డు సభ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం బడిబాట ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ.... పాఠశాల కరపత్రాలు పంచుతు బడిఈడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసాల హరిప్రసాద్ తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.అలాగే ప్రభుత్వం అందిస్తున్న ప్రీ ప్రైమరీ నుండి 5వ తరగతి ఆంగ్ల మాధ్యమ బోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు,నోటుబుక్కులు, యూనిఫార్మ్, మధ్యాహ్న భోజనం, అల్పాహారం, తదితర సౌకర్యాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ చైర్పర్సన్ చిలుక అరుణ, పాఠశాల అభివృద్ధి చైర్ పర్సన్ అరకాల లావణ్య , వైస్ చైర్ పర్సన్ బొజ్జ సత్యనారాయణ, మెరుగు శ్రీనివాస్, ఉపాధ్యాయులు నందిని, లావణ్య, వేద ప్రకాష్ జోషి, స్వామి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ బడిలో చేరండి

## విద్యావంతులుగా ఎదగండి

వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ తల్లిదండ్రులను కలిసి, ప్రభుత్వం కల్పిస్తున్న నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలను వివరించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వ బడులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో హైస్కూల్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపొందించడమే లక్ష్యంగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు.



# ఈసాలతక్కలపల్లిలో ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే

## మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్

వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా పాల కుర్తి మండలం ఈసాలతక్కలపల్లి గ్రామంలో ఉద్యానవన శా ఖ ఆధ్వర్యంలో ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం పెంపుపై అవగా హన సదస్సు నిర్వహించడం జరిగింది.జిల్లా కలెక్టర్ శ్రీ కో య శ్రీ హర్ష ప్రత్యేక చొరవతో తక్కలపల్లి గ్రామంలో ఆయిల్ పామ్ సాగుపై ఆసక్తి ఉన్న రైతులకు మొదటి విడతగా బోరు బావులు వేయించే కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ముఖ్య అతిథిగా రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ, వ్యవసాయ శాఖ, భూగర్భ జలాల శాఖ, తిరుమల ఆయిల్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆయిల్‌పా మ్ సాగు విస్తీర్ణం పెంచేందుకు చేపట్టాల్సిన చర్యలపై ఈ స మావేశంలో చర్చించారు.ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ఆయిల్‌పామ్ సాగు లక్ష్యాన్ని నిర్ణీత గడువులోపు పూర్తి చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి" అని సంబంధితఅధికారుల ను ఆదేశించారు. రానున్న రోజుల్లో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ కూడా అందుబాటులోకి వస్తుందని, ప్రస్తుతం మార్కెట్లో ఆయిల్ పామ్ గెలల ధర టన్నుకు రూ.23,852/- గా ఉందని తెలి పారు. 2022లో ఆయిల్‌పామ్ పంట వేసిన రైతులకు ఇప్పటికే దిగుబడి వస్తుందని ఆయన పేర్కొన్నారు.జిల్లా ఉద్యానవన శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ, ఆయిల్‌పామ్ సాగు చేసే రైతులకు మొక్కలు, డ్రిప్ పరికరాలపై 90%, 80%, 70% సబ్సిడీతో ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోంది. ఆయిల్‌పామ్ సాగు చేయాలనుకునే రైతులకు ఉద్యానవన శాఖ నుండి అన్ని విధాలా సహకారం అందిస్తాం అని తెలిపారు. ఉద్యానవన శాఖ అధికారిణి జ్యోతి మాట్లాడుతూ పామాయిల్ పంటకు చీడపీడల బెడద తక్కువ. తుఫానులను సైతం తట్టుకొని పెరిగే మొండి జాతి మొక్క ఇది. ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతులు అధిక లాభాలు పొందవచ్చు. పెద్దపల్లి జిల్లాలోని నేలలు ఆయిల్‌పామ్ సాగుకు అత్యంత అనుకూలం అని వివరించారు.తిరుమల ఆయిల్ కేన్ కంపెనీ సీఈఓ కేష కళ్యాణ్ మాట్లాడుతూ ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో ఏ.ఎం.సి చైర్మన్ గడ్డం తిరుపతి, సర్పంచ్ బండి శ్రీనివాస్, ఉపసర్పంచ్ ఒద్దాల జ్యోతి, మాజీ సర్పంచ్ ముక్కెర శ్రీనివాస్, వైస్ ఎంపీపీ ఎర్రం స్వామి, భూగర్భ జల శాఖ అధికారులు లావణ్య, సుజాత, మండల వ్యవసాయ అధికారి శ బండి ప్రమోద్ కుమార్, ఉద్యానవన శాఖ అధికారులు, తిరుమల ఆయిల్ కంపెనీ ఫీల్డ్ స్టాఫ్ ప్రశాంత్, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



# రోడ్డెక్కిన రైతులు : వడ్లు కొనుగోలు చేయాలని డిమాండ్



వాస్తవం : మద్దూరు

మండలంలోని బైరాన్ పల్లి గ్రామంలో రైతులు బుధవారం రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.గ్రామంలో తక్షణమే వడ్ల కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.కొనుగోలు చేయక పోవడంతో కల్లాల్లోనే ధాన్యం నిల్వ ఉందని,అకాల వర్షాలకు తడిసిపోయేటట్టు ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలులో జాప్యం వల్ల రవాణా ఖర్చులు భరించలేకపోతున్నామని, ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామంలోనే వడ్లు కొనుగోలు చేయాలని కోరారు.రైతులు గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించడంతో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.సమాచారం అందుకున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని రైతులతో చర్చలు జరిపారు.అనంతరం అధికారుల ఇట్టి విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే గ్రామంలో వడ్లు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

# మోడల్ స్కూల్లో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం





వాస్తవం : చిగురుమామిడి

మండలంలోని చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్ లో ఆరో తరగతి,ఇంటర్మీడియట్ చదువుకు ఎంపిక కాబడిన విద్యార్థులు సంబంధిత స్టడీ కండక్ట్,టిసి,ఆధార్ కార్డ్ ధృవ పత్రాలను పాఠశాలలో సమర్పించవలసిందిగా పాఠశాల ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ బుధవారం ప్రకటనలో తెలిపారు.ఈ విద్యా సంవత్సరం పాఠశాలలో 6 నుండి 10వ తరగతి,ఇంటర్మీడియట్‌లో మిగిలి ఉన్న సీట్లను భర్తీ చేయుటకు గాను ఈనెల 10వ తేదీ వరకు దరఖాస్తు చేసుకొనుటకు అవకాశం ఉందన్నారు.విద్యార్థుల కు మధ్యాహ్న భోజనము ఉచిత పాఠ్య పుస్తకాలు,ఉచిత యూనిఫాం,స్కాలర్షిప్,జిమ్ లాంటి సౌకర్యాలను పాఠశాలలో ప్రభుత్వం,విద్యా శాఖ ఆధ్వర్యంలో కల్పిస్తున్నారని మండలంలోని వివిధ గ్రామాల విద్యార్థులు తల్లిదండ్రులు గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

# బడిబాట.. 28 మంది నూతన విద్యార్థినిల చేరిక



వాస్తవం : సిరిసిల్ల

సిరిసిల్ల పట్టణంలోని గీతా నగర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో బుధవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా 28 మంది విద్యార్థినిలను పాఠశాలలో చేరారు. 6వ తరగతి లో 8 మంది.7వ తరగతి 5మంది.8వతరగతి 15మంది విద్యార్థినిలను పాఠశాలలో చేరినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శారద వెల్లడించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థినిలు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలి

## బుద్ధార్తి బుచ్చన్న పటేల్

వాస్తవం : రామగిరి

పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ నాయకులతో నిర్వహించిన తొలి సమీక్షా సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బుద్ధార్తి బుచ్చన్న పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు నాయకులు,కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరువై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన అన్నారు. పార్టీ అధిష్టానం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రతి కార్యకర్త చురుకైన పాత్ర పోషించాలని



పిలుపునిచ్చారు. పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయడంతో పాటు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ సమన్వయంతో పనిచేయాలని బుద్ధార్తి బుచ్చన్న పటేల్ కోరారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి,ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



## కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వాస్తవం : వేములవాడ

వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామానికి చెందిన గ్రామ ఉపసర్పంచ్ ఆవునూరి శంకరవ్వ-శంకరయ్య ,వార్డు సభ్యులు ఆవునూరి కార్తీక్, కోడం రవి, గొర్రె నర్సవ్వ తోపాటు సుమారు 50 మంది ముఖ్య కార్యకర్తలతో కలిసి బుధవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. ఆది శ్రీనివాస్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలకు పోషక ఆహారం పంపిణీ

## 38వ డివిజన్ కార్పొరేటర్ నెల కంటి రాము

వాస్తవం : గోదావరిఖని

రామగుండం శాసనసభ్యులు రాజ్ మక్కాన్సింగ్ ఠాగూర్ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంగన్వాడి కేంద్రాలకు పంపిణీ చేస్తున్న పోషక ఆహారం మరియు యూనిఫార్మ్ పంపిణీ కార్యక్రమానికి స్థానిక 38వ డివిజన్ కార్పొరేటర్ నెల కంటి రాము ముఖ్యఅతిథిగా హాజరైనారు. 38వ డివిజన్లోని అంగన్వాడి టీచర్ తిరుమల ఆధ్వర్యంలో పిల్లలకు అంగన్వాడి యూనిఫామ్ మరియు బాలామృతం కోడిగుడ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నెలకంటి రాము మాట్లాడుతూ పిల్లల మానసిక సృజనాత్మక పెరుగుదల విషయంలో శారీరక దారుఢ్యం విషయంలో అంగన్వాడి కేంద్రాలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి అని కొనియాడారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకి అదేవిధంగా కడుపుతో ఉన్న తల్లులకు ప్రతిరోజు ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజన కార్యక్రమం ఏర్పాటు చేసి అంగన్వాడీ కేంద్రాల



ను ఇంకా ముందుకు తీసుకెళ్తానని అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని గుర్తు చేశారు ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలుపుతూ రామగుండం నియోజకవర్గం అభివృద్ధిలో అంగన్వాడీ కేంద్రాలను అభివృద్ధి చేస్తానని మాట్లాడిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ కృషిని గుర్తు చేశారుకోట రాజు మాట్లాడుతూ పిల్లలకి మొబైల్ ఫోన్లు మరియు టెలివిజన్లను దూరం చేసి అంగన్వాడి కేంద్రాలకు పంపించి వారి మానసిక సృజనాత్మకతలో తోడ్పడాల్సిందిగా తల్లులు సహకరించాలని కోరారు.

# గ్రామస్తుని మరణం బాధాకరం



## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన ఒగ్గు సాయి

వాస్తవం : అందోల్

మా గ్రామస్తులు బేకరీ సుధాకర్ మరణం బాధ కలిగించిందని అందోల్ మండలం నేరడిగుంట గ్రామ సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్ యాదవ్ అన్నారు. సుధాకర్ మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ఐదు వేలు ఆర్థిక సాయం అందించి వారికి ధైర్యం చెప్పారు. ఆయన వెంట గ్రామం ఉప సర్పంచ్ కోదండ ఈశ్వర్, వార్డు సభ్యులు మాజీ ఎంపీటీసీ సంగమేశ్వర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సమాచారం అందించినా 108 అంబులెన్స్ ఆలస్యం

## ప్రాణాన్ని కాపాడేందుకు ఆటో దిక్కు

వాస్తవం : సిరిసిల్ల

అత్యవసర సమాచారం అందించినా ఆలస్యం కావడంతో అనారోగ్యం పాలైన వ్యక్తి ప్రాణాన్ని కాపాడేందుకు సిరిసిల్లలో బుధవారం ఆటోలోనే ఆస్పత్రికి తరలించే పరిస్థితి జరిగింది. రాజన్న సిరిసిల్ల జిల్లా కోర్టు ఆవరణలో ఒక వ్యక్తి కళ్ళు తిరిగి పడిపోవడం వల్ల అక్కడే ఉన్న పోలీస్ కానిస్టేబుల్ భూక్య భాస్కర్ (కోనరావుపేట ) అతనికి సిపిఆర్ చేసి అంబులెన్స్ కి ఫోన్ చేయగా అంబులెన్స్ రాకపోగా వేచి చూస్తూ అలాగే ఉండిపోయారు. గత్యంతరం లేక అక్కడ ఉన్న ఆటో తీసుకొని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనారోగ్యం సమయంలో అత్యవసర సమయంలో సమాచారం అందించగానే 108 ఆ



లస్యం చేయకుండా తక్షణం తరలించేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరారు.

# గురుదేవ్ విద్యాలయం విద్యార్థిని బి.మాధురికి నగదు పురస్కారం

వాస్తవం : చర్ల

గురుదేవ్ విద్యాలయం విద్యార్థిని బి. మాధురికి 'ప్రకృతి వాకర్స్ టీమ్' రూ. 10,000 నగదు పురస్కారం ప్రదానంచేసారు. విజయవాడకు చెందిన ప్రముఖ సామాజిక సేవా సంస్థ 'ప్రకృతి వాకర్స్ టీమ్' ప్రతి ఏటా చేపట్టే విద్యా ప్రోత్సాహక కార్యక్రమాల్లో భాగంగా ఈ ఏడాది గురుదేవ్ విద్యాలయం విద్యార్థిని బి. మాధురికి రూ. 10,000 నగదు పురస్కారాన్ని అందజేసింది. 2025-2026 విద్యాసంవత్సరం పదో తరగతి ఫలితాల్లో బి. మాధురి తండ్రి సంపత్ కుమార్ 600 మార్కులకు గాను 562 మార్కులు సాధించడమే గాక టీజీ ఆర్ జేసీ సెట్ లో రాష్ట్రస్థాయిలో 18వ ర్యాంకు కైవసం చేసుకుంది. బుధవారం గురుదేవ్ విద్యాలయ ప్రాంగణంలో విద్యార్థిని కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగిన అభినందన కార్యక్రమం



లో మాధురిని ఘనంగా సత్కరించి నగదు బహుమతిని అందజేశారు. ప్రకృతి వాకర్స్ టీమ్ సభ్యురాలైన పరుచూరి శ్రీలక్ష్మి ద్వారా, ఆమె భర్త పరుచూరి మనోహర్ ప్రసాద్ ఈ అవార్డుకు మాధురి పేరును ప్రతిపాదించారు. రవి తనుజ ఆధ్వర్యంలో నడుస్తున్న 'ప్రకృతి వాకర్స్ టీమ్' సభ్యులు నెలకు తలా రూ. 100 చొప్పున పొదుపు చేసి, ఆ మొత్తాన్ని పేద ప్రతిభావంతులైన విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఆర్థిక సహాయంగా అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి పరిటాల వెంకటరమణ, సామాజిక సేవా కార్యకర్త వి. ప్రవీణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరి, అకడమిక్ కోఆర్డినేటర్లు ఎమ్.వి. సుబ్రహ్మణ్యం, జి. శ్రీనివాస్ పాల్గొని మాధురిని అభినందించారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ నగదు బహుమతిని విద్యార్థినికి అందజేయుటకు కృషి చేసిన సామాజిక కార్యకర్త వేములపల్లి ప్రవీణ్ కి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్న ప్రకృతి వాకర్స్ టీమ్ సభ్యుల సేవానిరతిని అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

# వరిధాన్యం అన్ లోడింగ్‌లో వేగం పెంచాలి

## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వరిధాన్యం కొనుగోలు పై టెలిఫోన్



వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

అపరెల్ పార్క్, రైస్ మిల్లులు, గోదాముల్లో వరి ధాన్యం అన్ లోడింగ్ లో మరింత వేగం పెంచాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ, అపరెల్ పార్క్, రైస్ మిల్లులు, గోదాంలలో అన్ లోడింగ్ వేగవంతం చేయడం, ఇప్పటివరకు ఎన్ని కొనుగోలు కేంద్రాలు మూసివేశారు.. తదితర అంశాలపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, రవాణా, తదితర శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ బుధవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసి ఉన్న బస్తాలను వెంటనే అపరెల్ పార్క్, రైస్ మిల్లులు, గోదాములకు తరలించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు ఇంకా అవసరమైన గన్ని సంచులు ముందస్తుగా తెప్పించాలని, రైస్ మిల్లుల నుంచి తీసుకోవాలని సూచించారు.కొనుగోళ్లు పూర్తయిన కేంద్రాల నుంచి వాహనాలు, హమాలీలను అపరెల్ పార్క్ కు పంపించి, అన్ లోడింగ్ వేగవంతం చేయడంపై దృష్టి సారించాలని, వాహనాలను ఇతర కేంద్రాలను తరలించాలని సూచించారు.కొనుగోళ్లు వేగంగా చేపట్టి మూడు రోజుల్లో పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు సరిపడా వాహనాలు సమకూర్చేలా ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

# దగ్గును నిర్లక్ష్యం చేయకండి : పరీక్షలే శ్రీరామరక్ష



## సర్పంచ్ చిందం మహేష్

వాస్తవం : రామగిరి

మంథని నియోజకవర్గం రామగిరి మండలం పన్నూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ చిందం మహేశ్ ఆధ్వర్యంలో బుధవారం 'నిక్షయ్ శివిర్' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.క్షయ (టీబీ) వ్యాధి నిర్ధారణలో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి గ్రామస్థులకు ఉచిత 2-8 ఎక్స్ రే,బి.పి,షుగర్ పరీక్షలను నిర్వహించారు.ఈ సందర్భంగా రెండు వారాలకు పైగా దగ్గు,జ్వరం,శ్వాస సంబంధిత ఇబ్బందులతో బాధపడుతున్న వారికి ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి,అవసరమైన వారికి ఎక్స్-రే పరీక్షలు చేపట్టారు.అలాగే బీపీ,షుగర్ పరీక్షలు నిర్వహించి వైద్యుల సూచనలు అందించారు.ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం , క్షయవ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించడం,దీర్ఘకాలిక వ్యాధుల పట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని నిర్వాహకులు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశంలో ఆది శ్రీనివాస్



వాస్తవం : కోనరావుపేట

కోనరావుపేట మండలం మర్తన్నపేట గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# విద్య బలోపేతానికి బడిబాట



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం సనుగుల గ్రామ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఆధ్వర్యంలో బుధవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం ఇంటింటా నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల విశిష్టతను తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అంబటి శంకర్ లు మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవం, అర్హతలు కలిగిన ఉపాధ్యాయులచే ఉన్నత లక్ష్యాలతో నాణ్యమైన విద్య అందించబడుతుందని అన్నారు. వైయుక్తిక ప్రతిభా పాటవాలను వెలికితీసి సృజనాత్మకత వైపు ఆలోచింపజేసి స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించుట తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ లక్ష్యమని అన్నారు.మీ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించి వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుటకు తల్లిదండ్రులు కృషిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు మాందాడి శ్రీనివాసరెడ్డి, కోరెపు శ్రీనివాస్, మాదవి, నవ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడిలోనే పిల్లలను చేర్పించాలి



వాస్తవం : మద్దూరు

మద్దూరు(దూల్మిట్ట) మండలంలోని నరసయ్యపల్లి గ్రామంలో సోమవారం సర్పంచ్,ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు.ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పిల్లలను చేర్పించాలని కోరారు.ఈ సందర్భంగా మద్దూరు మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు, నరసయ్యపల్లి గ్రామ సర్పంచ్ శనిగరం సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, అత్యున్నత సదుపాయాలు, డిజిటల్ క్లాస్‌రూమ్‌ల ద్వారా మంచి బోధన అదేవిధంగా ప్రభుత్వం నుంచి రకరకాల ప్రోత్సాహకాలు అందుతున్నాయని, తల్లిదండ్రులు ఈ సౌకర్యాలను వినియోగించుకుని పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుంకరి రాజేశం,ఉపాధ్యాయ బృందం పాల్గొని తల్లిదండ్రులకు ప్రభుత్వ పథకాలు, పాఠశాలలోని సౌకర్యాలపై అవగాహన కల్పించారు.

# హరీష్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని అన్నదానం

## అన్నదానం చేస్తున్న కోక బిక్షం



వాస్తవం : మోత్కూర్

మాజీ మంత్రి, ప్రస్తుత సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆ పార్టీ జిల్లా నాయకులు, బుజిలాపురం గ్రామ ఆర్ఎంపి డాక్టర్ కోక భిక్షం బుధవారం పేదలకు అన్నదానం చేశారు. నార్కట్పల్లి మండలం చెరువుగట్టు దేవాలయం ఆవరణలో వంద మంది నిరుపేదలకు ఆయన అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరీష్ రావు 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోకా బీఆర్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ కోక రేణుక, మురళి, ప్రవీణ్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190
జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Regd.No. 914/2015
JSS
Journalists Sankshema Sangam
JOURNALISTS SANKSHEMA SANGAM
TELANGANA ANDHRAPRADESH TRADE UNION

మానసాని కృష్ణా రెడ్డి , జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110

# హామీలు అమలు చేసి, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలి

రెం డున్నరేండ్లు గడచినా హామీలే తప్ప అమలుకు నోచుకోని ప్రజా సమస్యలు

దీర్ఘకాళిక ప్రజా సమస్యలు పరిష్కరించాలి

గుండు వెంకటనర్సు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి




వాస్తవం : మోత్కూర్

ప్రజా పాలన మొదలై రెండున్నరేండ్లు గడచిన, మండల పరిధిలోని దీర్ఘకాళిక ప్రజాసమస్యలపై హామీలే తప్ప, ఏ ఒక్క సమస్య అమలుకు నోచుకోలేదని, హామీలు అమలు చేసి ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. ఆయన మోత్కూర్ లో పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సభ్యులతో కలిసి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ.....మూడు మండలాలకు సాగు, త్రాగు నీరురందించే బునాదిగాని కాల్వ పనులు పూర్తి చెయ్యాలని, దశబ్ద కాలంగా అనేక ఉద్యమాలు నిర్వహించిన ఫలితంగా నిధులు కేటాయించినట్లు ప్రకటన చేసిన ప్రభుత్వం, ఇప్పటికి పనులు పూర్తి చేయలేదని అన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, 30 పడకల ఆసుపత్రి, బస్సు డిపో, గుండాల మోత్కూర్ మధ్య బిక్కెరు వాగుపై బిడ్జి, రెవిన్యూ డివిజన్ లాంటి అనేక సమస్యలపై, ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజలు ఎదిరిచుస్తున్నారని, కాని రెండున్నరేండ్లు గడచిన పనుల్లో ఎలాంటి పురోగతి లేదని అన్నారు. మోత్కూర్ లోని పనకబండ రోడ్డు నుండి రాజన్నగూడెం వరకు రోడ్డు నిర్మాణంలో జాప్యం కారణంగా ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకున్న పరిస్థితిలేదని, మోత్కూర్ మినీట్యాంక్ బండ్ గత వర్షాకాలంలో కుంగి రాకపోకలకు అంతరాయం కలిగిందని, ఇప్పుడు వర్షాకాలం ప్రారంభం కావచ్చిన ఏలాంటి చర్యలు చేపట్టలేదని విమర్శించ్చారు.గతకొన్నేండ్లుగా మండల ప్రజలు కోరుతున్న దీర్ఘకాళిక సమస్యలను పరిష్కరించే విధంగా, చర్యలు చేపట్టాలని, లేని పక్షంలో, రాబోయే కాలంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చెపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య, పానుగుల రమేష్, పాల్గొన్నారు.

# రోడ్డెక్కిన రైతులు...మద్దతు తెలిపిన బిజెపి నాయకులు

వాస్తవం : ఎల్లారెడ్డిపేట



ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల తిమ్మాపూర్ గ్రామంలో వడ్ల కొనుగోలు ప్రక్రియ నెమ్మదిగా జరుగుతున్నందున రైతులు రోడ్డు పై బైఠాయించి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు రేపాక రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ...తిమ్మాపూర్లో 150 వడ్ల కుప్పలు ఇంకా మిగిలి ఉన్నయి రైతులకు ఇబ్బందులకు గురవుతున్నారు అధికారుల నిర్లక్ష్యంతో వడ్ల కొనుగోలు ప్రక్రియ చాలా నెమ్మదిగా జరుగుతుంది.. సంచులు లేకపోవడంతో రైతులు ఇబ్బంది పడడం జరుగుతుంది రైతులే స్వయంగా వెళ్లి సంచులు తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. మొన్నటి వర్షానికి దాదాపు చాలా వరకు వడ్లు తడిసియ్ అయినా కూడా అధికారులు స్పందించలేదాన్నారు.వడ్ల కొనుగోలు వేంటనే చేపట్టి 4 లేదా 5 రోజుల్లో పూర్తి చేయాలి లేదంటే రైతులతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తాం అని బీజేపీ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డిపేట మండలం MRO గారు తిమ్మాపూర్ గ్రామానికి చేరుకొని వడ్ల కుప్పలను సందర్శించి రైతులతో నాయకులతో మాట్లాడరు...కొనుగోలు విషయం ఏలాంటి సమస్యలు ఉన్న పరిష్కరించి యుద్ధ ప్రాతిపదికన వడ్ల కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేస్తామని రేపటి నుంచి వారం లోపు వడ్ల కొనుగోలు పూర్తి చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు నాయకులు నిరసన విరమించటం జరిగింది. ఈకార్యక్రమంలో దీయజా మండల అధ్యక్షులు రేపాక రామచంద్ర రెడ్డి, మారావేణి రంజిత్ కుమార్, ఎల్లారెడ్డిపేట మాజీ పట్టణం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, తిమ్మాపూర్ బిజెపి కార్యకర్తలు కనిమేని ప్రకాష్,దండు నవీన్ నాలపల్లి సతీష్ కుమార్, కిట్టు నాయక్ తండ సర్పంచ్ సురేష్ నాయక్, గూగులోత్ జవహర్,అజ్మీర రమేష్,అజ్మీర గణేష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక పోస్టర్ ఆవిష్కరణ

వాస్తవం : భూపాలపల్లి



ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న 'స్వచ్ఛ గ్రామం -- సురక్షిత జలవాయు' కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ప్రత్యేక పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 1 నుంచి 5 వరకు చేపడుతున్న పర్యావరణ కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అమలులోకి వచ్చిన 2026 నూతన ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలను ప్రతి గ్రామ పంచాయతీలో తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. వ్యర్థాలను పొడి, తడి, మెడికల్, ప్రత్యేక వ్యర్థాలుగా నాలుగు విభాగాలుగా వేరు చేసి పర్యావరణహిత పద్ధతుల్లో నిర్వహించడం ద్వారా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచవచ్చని తెలిపారు. అలాగే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే దిశగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డీఆర్డీఓ బాలకృష్ణ, డీపీఓ శ్రీలత, జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ కన్సల్టెంట్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్లకల్‌లో ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు



మాజీ మండల అధ్యక్షులు పురం మహేష్ ముదిరాజ్

వాస్తవం : మనోహరాబాద్

సిద్దిపేట శాసనసభ్యులు,మాజీ మంత్రి,బిఆర్ఎస్ పార్టీ ట్రబుల్ షూటర్ తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు మనోహరాబాద్ మండల్ కళ్లకల్ గ్రామంలోని బంగారమ్మ దేవాలయం వద్ద బుధవారం బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పురం మహేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పురం మహేష్ ముదిరాజ్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శేఖర్ గౌడ్ లు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలతో కలిసి బంగారమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నాయకులంతా కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరీష్ రావు నిరంతర ప్రజాసేవతో,అద్భుతమైన నాయకత్వ పటిమతో తెలంగాణ రాజకీయాల్లో ప్రత్యేక ముద్ర వేసుకున్నారని కొనియాడారు.భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి,తెలంగాణ రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు,తీసుకురావాలని ఆకాంక్షించారు.ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని పార్టీ శ్రేణులు కోరుకుంటున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్రీ నాగభూషణం ముదిరాజ్,మెదక్ జిల్లా ఉపసర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు పంచమి రేణు కుమార్,ఉప సర్పంచ్ మహేష్ యాదవ్,మాజీ ఉపసర్పంచ్ లు వెంకటేష్ యాదవ్,మహేందర్ గౌడ్,నాయకులు వర్గంటి రాహుల్ రెడ్డి,కుమార్,నరేష్,సత్యనారాయణ,లక్ష్మణ్ సింగ్,కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహించాలి



కలెక్టర్ రాహుల్ శర్మ

వాస్తవం : భూపాలపల్లి

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 4, 6, 8, 10 తేదీలలో జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలలో గ్రామ, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయం నుంచి ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్‌తో కలిసి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఓటరు జాబితా సవరణ, పర్యావరణ పరిరక్షణ, పారిశుద్ధ్యం, ఖరీఫ్ సీజన్ ఏర్పాట్లు, మహిళల భద్రత, రహదారి భద్రత, మాదకద్రవ్యాల నివారణ అంశాలపై గ్రామ సభల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పారిశుద్ధ్య చర్యలు చేపట్టడంతో పాటు విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ గ్రామ సభల్లో పోలీసు అధికారులు పాల్గొని రహదారి భద్రత, ప్రకృతి వైపరీత్యాల సమయంలో తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.

# రోడ్లపై చెత్తను వేయొద్దు.. వార్డు పరి శుభ్రతకు పాటు పాడండి



## 16వ వార్డులో చైర్మన్ పరిశీలన

వాస్తవం : అందోల్

అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని రోడ్లపై చెత్తను వేసి వాడును అపరిశుభ్రతకు లోను కాకుండా చూసుకోవాలని అందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి అన్నారు. ఆయన బుధవారం నాడు మున్సిపల్ పరిధిలోని 16వ వార్డులో అ వార్డు కౌన్సిలర్ పట్లోళ్ల శ్రీనివాస్ తో కలిసి వార్డును పరిశీలించారు. వార్డులో ఎక్కడ చూసినా చెత్త చెదారంతో నిండిపోయి ఉండడంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. వార్డులు పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత ప్రతి మనిషి పై ఉందని తెలిపారు. మీ పరిసరాలు మీరే చక్కగా ఉంచుకోవాలని చెత్తను ఎక్కడపడితే అక్కడ వేసుకోవద్దని రోడ్లపై అసలే వేసుకోవదనిసూచించారు. ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల ప్రవీణ్, వార్డు కౌన్సిలర్ పట్లోళ్ల శీను, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఉద్యోగులు, పెన్షనర్లను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోంది

## బీఆర్ఎస్ కన్వీనర్ దొడ్డి తాతారావు విమర్శ




వాస్తవం : చర్ల

కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులను, పెన్షనర్లను మోసం చేస్తోందని బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు తీవ్రంగా విమర్శించారు. 2023 ఎన్నికల్లో పిఆర్సి ఇస్తామని, డీ ఏ లు ఇస్తామని హామీ ఇచ్చి గెలిచిన ప్రభుత్వం మూడో సంవత్సరం వస్తున్నా పిఆర్సి గానీ, డి ఏలు గానీ ఇవ్వలేదని విమర్శించారు. ఉద్యోగులు అడగని ఈ హెచ్ ఎస్ హెల్త్ కార్డు పేరుతో జీతాల్లో 1.5% కటింగ్ చేశారు. దీనివల్ల ఏ టా రూ. 520 కోట్లు ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల నుంచి ప్రభుత్వానికి చేరుతున్నాయని జూన్ నుంచి కటింగ్ అని చె ప్పి మే నెలలోనే ఒక్కొక్కరికి రూ. 2000 నుంచి రూ. 500 వరకు కట్ చేశారు. భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగులైతే ఇద్దరి కీ కట్ చేశారు.నిబంధనల ప్రకారం ఒక్కరికే కట్ చేయాలి. రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ బెనిఫిట్స్ 100 రోజుల్లో ఇస్తామని హామీ ఇచ్చినా ఇప్పటివరకు 10 శాతం కూడా అందలేదని పెన్షనర్లను మోసం చేస్తుందని అన్నారు.ఉద్యోగ సంఘ నా యకులు హెల్త్ స్కీమ్ మాయలో పడి పిఆర్సి, డి ఎ ల గు రించి మర్చిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకున్న మీరే మోసపోతే సామాన్యులు మోసపోవడం విశేషం కాదని, ఈ స్కీమ్ వల్ల లాభమా నష్టమా ఆలోచించాలని సూచించా రు.ప్రభుత్వం చెప్పిందని ఒప్పుకుంటే మిమ్మల్ని నమ్ముకున్న ఉద్యోగులు నష్టపోతారని డీ ఏ లు ఇవ్వడానికి డబ్బులు లే వు. కానీ మన డబ్బులు రూ. 520 కోట్లకు ప్రభుత్వం మరో రూ. 520 కోట్లు జమచేస్తుందా? ప్రభుత్వ మోసాన్ని గ్రహిం చండి" అని

# వడ్ల కొనుగోలులో అధికారుల నిర్లక్ష్యం

## చర్యలు తీసుకోవాలిని సీపీఎం డిమాండ్

వాస్తవం : మద్దూరు



వడ్ల కొనుగోలులో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని సీపీఎం సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మద్దూరు మండలం వల్లంపట్ల గ్రామంలో రైతులు, గ్రామస్తులతో కలిసి వడ్ల బస్తాలు రోడ్డుపై వేసి ధర్నా నిర్వహించారు.ధర్నా కారణంగా రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న మద్దూరు తహసీల్దార్ ఎ.జి. రహీమ్, ఎస్ఐ అసిఫ్ ఘటనా స్థలానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా ఆలేటి యాదగిరి మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో పోసి నెలలు గడుస్తున్నా అధికారుల నిర్లక్ష్యంతో గుట్టలుగా పేరుకుపోయాయని ఆరోపించారు. వల్లంపట్లలో గత వారం రోజులుగా 75% వడ్లు కాంటాలు వేసి నిల్వ ఉంచారని, వర్షం పడితే రైతుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.పీఏసీఎస్ అధికారులు, కొనుగోలు కేంద్ర నిర్వాహకులను నిలదీయగా ప్రైవేట్ వాహనాల్లో తీసుకెళ్లాలని సూచించారని తెలిపారు. రైతులు కాంటా వేసి లోడు ట్రక్ షీట్లు ఇచ్చి దూలిమిట్ట పీఏసీఎస్ గోదాముకు అలాట్‌మెంట్ చేస్తే అక్కడ దించుకోమని గోదాం నిర్వాహకులు చెప్పడంతో రైతులు ఆందోళనకు గురయ్యారన్నారు.కొనుగోలు కేంద్రంలో బస్తాకు రెండు కిలోలు కట్ చేస్తుండగా, రైస్ మిల్లర్లు క్వింటాలుకు నాలుగు కిలోలు కట్ చేస్తున్నారని, లారీ యజమానులు వెయిటింగ్ చార్జి పేరుతో బస్తాకు మూడు నుంచి ఐదు రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. పీఏసీఎస్ అధికారులు, రైస్ మిల్లర్లు కలిసి రైతును దోచుకుంటున్నారని విమర్శించారు.స్పందించిన తహసీల్దార్ రహీమ్ వెంటనే పీఏసీఎస్ అధికారులు, రైస్ మిల్లర్లతో మాట్లాడి వడ్లు దించుకునేలా చర్యలు తీసుకుంటామని, వారం లోపల కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఖాళీ చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.ఈ కార్యక్రమంలో రైతులు బోడపట్ల రమేష్, మీస ఐలయ్య, మాచర్ల కుమార్,జల్ల రమేష్, ఆలేటి రమేష్, గంపల నారాయణ, నారదాసు తిరుపతి,చింతల సురేష్,బోడపట్ల శ్రీశైలం,చింతల తిరుపతి రెడ్డి, తుమ్మలపల్లి సతీష్, వేల్పుల సిద్దులు, గూళ్ళ కొమరెల్లి,నారదాసు రవి, నారదాసు కనకయ్య,బోడపట్ల ప్రవీణ్, గంపల పరమేశ్వర్,తుమ్మలపల్లి ఆంజనేయులు తదితర రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్లో ప్రవేశాల జాబితా విడుదల

వాస్తవం : ఇల్లంతకుంట



ఇల్లంతకుంట మండలంలోని రహీం ఖాన్ పేట మోడల్ స్కూల్ లో ఆరో తరగతి,ఇంటర్మీడియట్ చదువుకు ఎంపిక కాబడిన విద్యార్థులు సంబంధిత స్టడీ కండక్ట్,టిసి,ఆధార్ కార్డ్ ధృవ పత్రాలను పాఠశాలలో సమర్పించవలసిందిగా పాఠశాల ప్రిన్సిపల్ జి గంగాధర్ బుధవారం ప్రకటనలో తెలిపారు.ఈ విద్యా సంవత్సరం పాఠశాలలో 6 నుండి 10వ తరగతి,ఇంటర్మీడియట్ లో మిగిలి ఉన్న సీట్లను భర్తీ చేయుటకు గాను ఈనెల 10వ తేదీ వరకు దరఖాస్తు చేసుకొనుటకు అవకాశం ఉందన్నారు.ఎంపిక కాబడిన జాబితాను పాఠశాల బోర్డ్ పై అందుబాటులో ఉంచినట్లు తెలిపారు,విద్యార్థుల కు ఉచిత పాఠ్య పుస్తకాలు,ఉచిత యూనిఫాం,స్కాలర్షిప్, సౌకర్యాలను పాఠశాలలో ప్రభుత్వం,విద్యా శాఖ ఆధ్వర్యంలో కల్పిస్తున్నారని మండలంలోని గ్రామాల విద్యార్థులు తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

# టీఎన్జీవోస్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఎన్నికలు ఏకగ్రీవం

వాస్తవం : రాజేంద్రనగర్



టీఎన్జీవోస్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఎన్నికలు బుధవారం ఏకగ్రీవంగా జరిగాయి. సొసైటీ అధ్యక్షుడిగా కృష్ణారెడ్డి ఎంపికయ్యారు. ఎన్నికల అధికారిగా జిల్లా కో-ఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ నాగేశ్వర్ రావు వ్యవహరించారు. ఈ హౌసింగ్ సొసైటీకి సంబంధించిన ఎన్నికలలో ఒక్కటే నామినేషన్ దాఖలు అయ్యింది. దీంతో కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి నాగేశ్వర్ రావు ప్రకటించారు. టీఎన్జీవోస్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడిగా కృష్ణా రెడ్డి, ఉపాధ్యక్షులుగా మోహన్ రావు, ప్రధాన కార్యదర్శిగా పెంటయ్య, సొసైటీ మెంబర్లుగా భూమయ్య,చంద్రయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. సొసైటీలోని విలువైన ప్లాట్లను కాపాడి అసలైన లబ్ధిదారులకు అందజేస్తామని తెలిపారు. సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తామని వెల్లడించారు.

# సైట్-3లోని తెలంగాణ గురుకుల రెసిడెన్షియల్‌ని సందర్శించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే

వాస్తవం : జూబ్లీహిల్స్



బోరబండ నియోజకవర్గం సైడ్ త్రీ లోని తెలంగాణ గురుకుల రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజ్ (బాలురు బాలికలు)ను బుధవారం ద్యాసంస్థలను సందర్శించారు.ఈ సందర్భంగా సంస్థ ప్రిన్సిపాల్ డా. జి.రమణమ్మ ఎమ్మెల్యే కి స్వాగతం పలికి, విద్యా సంస్థల పనితీరు, విద్యా ఫలితాలు, విద్యార్థుల సంక్షేమం కోసం అవసరమైన అభివృద్ధి పనుల గురించి వివరించారు.విద్యార్థుల భవిష్యత్తు, సంక్షేమం తనకు అత్యంత ప్రాధాన్యమని పేర్కొన్న ఎమ్మెల్యే , విద్యాసంస్థల అభివృద్ధికి ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ పనుల్లో వేగం పెంచాలి

## జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభివృద్ధి పనుల పరిశీలన

వాస్తవం : వేములవాడ



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనుల్లో మరింత వేగం పెంచాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ ఆద్వర్యంలో రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు, నిత్యాన్నదాన సత్రం, బద్ది పోచమ్మ ఆలయం అభివృద్ధి పనులు, ప్రధాన రోడ్డు విస్తరణ పనులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిపై ఆర్ అండ్ బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు వేగంగా పూర్తి చేయడంపై అధికారులకు పలు సూచనలు చేశారు.రాజన్న ప్రధాన ఆలయ విస్తరణ, ఇతర ప్రతి అభివృద్ధి పనికి సంబంధించి ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. పనుల్లో వేగం పెంచాలని, అవసరమైన పనివారి సంఖ్య మరింత పెంచాలని ఆదేశించారు. రాజన్న ఆలయం నుంచి మూల వాగు బ్రిడ్జి వరకు కొనసాగుతున్న ప్రధాన రోడ్డు విస్తరణ పనులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. పనుల పురోగతి, పూర్తి చేయడం పై వేములవాడ మున్సిపల్ అధికారులను ఆరా తీశారు. పనులు వేగంగా పూర్తి చేసి.. వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు.రాజన్న, బద్ది పోచమ్మ ఆలయాల విస్తరణ, అభివృద్ధి పనులు, నిత్యాన్నదానం సత్రం నిర్మాణ పనులు, రోడ్డు విస్తరణ పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారో గడువు తేదీ ఇవ్వాలని ఆయా శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్అండ్ బి ఈఈ నరసింహాచారి, వేములవాడ ఆర్ డి ఓ కె ఎస్ బి కుమారి, ఆలయ డిప్యూటీ ఈఓ భాస్కర్ శర్మ, ఆర్ అండ్ బి డిఈ శాంతయ్య,వేములవాడ మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్,టీపీఓ అన్సార్,తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్ ర్యాలీ



## పర్యావరణ, పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

వాస్తవం : సిరిసిల్ల

వరల్డ్ సైకిల్ డే సందర్భంగా సిరిసిల్ల పట్టణంలో అంబేద్కర్ విగ్రహం నుండి బతుకమ్మ ఘాట్ వరకు బుధవారం సైకిల్ ర్యాలీ నిర్వహించా రు.ఈ కార్యక్రమానికి ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ నాగేశ్వరరావు,బృందం, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఏ రాందాస్, బృందం, వివిధ పాఠశాలల బాల బా లికలు, వ్యాయామ ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంఘ సభ్యు లు పాల్గొని విజయవంతం చేశారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ నాగేశ్వరరా వు మాట్లాడుతూ....కాలుష్య నివారణకు ప్లాస్టిక్ వాడకం పూ ర్తిగా నిషేధించాలని, భావితరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ఎక్కువ మొత్తంలో మొక్కలను నాటాలని, కాలుష్య రహిత వాతావరణం మన యువతరంకు అందించాలని, ఇందు గు రించి ప్రతి ఒక్కరు కూడా సాధ్యమైనంత వరకు మొక్కలు నాటే ప్రయత్నం చేయాలని,వాటి సంరక్షణ భారం వహించాలని తెలియజేశారు.

# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి పాటుపడండి

## ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

వాస్తవం : శంకరపట్నం



రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పని చేయాలని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హి తవు పలికారు.మానకొండూర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికల వరకే రాజకీయాలను పరిమితం చేయాలన్నారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు తాగు లేదన్నారు. పంచాయతీల అభివృద్ధి సర్పంచుల లక్ష్యం కావాలన్నారు. సర్పంచులు ఏ పార్టీ వారైనప్పటికీ అభివృద్ధి విషయంలో తన వద్దకు వస్తే తప్పకుండా తోడ్పాటునందిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి విస్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం స్థానిక ప్రజాప్రతినిధులపై ఆశలు పెట్టుకుంటారని, వారి నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సేవలందించాలని కోరారు.గ్రామాల అభివృద్ధి, పారిశుధ్యం, మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని డాక్టర్ కవ్వంపల్లి కోరారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని డ్రైనేజీల శుభ్రత, పరిసరాల పరిశుభ్రత, క్లోరినేషన్, రోడ్ల అభివృద్ధి, వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి ఆయన కోరారు.ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని, గ్రామ సభలను క్రమం తప్పకుండా నిర్వహించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో పారదర్శకత, జవాబుదారీతనం పాటించడం ద్వారా గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దవచ్చని అన్నారు.సమావేశంలో మండల అభివృద్ధి అధికారి వీవీ వరలక్ష్మి, మండల పంచాయతీ అధికారి సత్యనారాయణ, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావుతోపాటు వివిధ గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.

# ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డికి పి ఆర్ టి యు టి ఎస్ చర్ల మండల శాఖ హర్షం




వాస్తవం : చర్ల

సేవలో ఉన్న ఉపాధ్యాయులకు అదనంగా 2 టెట్ పరీక్షలు నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వాన్ని ఒప్పించి జీ ఓ విడుదల చేయించిన పి ఆర్ టి యు టి ఎస్ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి కి పి ఆర్ టి యు టి ఎస్ చర్ల మండల శాఖ హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేసారని పిఆర్టియు మండల అధ్యక్షులు ఎస్ఎస్ ఎస్ రవికుమార్ తెలియజేశారు.ఇన్-సర్వీస్ ఉపాధ్యాయుల చిరకాల కోరికను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేసి, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సానుకూల జీ ఓ సాధించిన ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి నిజంగా ఉపాధ్యాయ లోకానికి మొనగాడు అని కొనియాడారు.అదేవిధంగా ఈ విజయం సాధనలో సహకరించిన పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డికి, ప్రధాన కార్యదర్శి బిక్షం గౌడ్కి మండల శాఖ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా చర్ల మండల అధ్యక్షులు ఎస్ ఎస్ ఎస్ రవికుమార్, ప్రధాన కార్యదర్శి వీరభద్రం మాట్లాడుతూ "ఇది పి ఆర్ టి యు టి ఎస్ పోరాట ఫలితమే. వేలాది మంది ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు ఇది పెద్ద ఊరట" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా కార్యదర్శులు, సీనియర్ సభ్యులు, మండల కార్యదర్శులు, సభ్యులు రామ్మోహన్, వేణుగోపాల్, శ్రీనివాస్, గురుమూర్తి, వీరమోహన్, దారయ్య, వెంకటరమణ, నాగేశ్వరరావు, పద్మలత, రవిబాబు, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పార్కులు కుంటల సుందరీకరణపై ప్రత్యేక దృష్టి

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

వాస్తవం : రాజేంద్రనగర్



పార్కుల అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగంగా కుంటల సుందరీకరణ పై ప్రత్యేక దృష్టి సారించామని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి మైలార్దేవ్పల్లి డివిజన్ పరిధిలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... బాబుల్ రెడ్డి నగర్ లోని నరసబాయ్ కుంట ప్రాంతాన్ని స్థానికుల వినతి మేరకు పరిశీలించామని తెలిపారు. త్వరలోనే ఈ కుంటను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం టీఎన్జీవోస్ కాలనీలోని పార్కును సందర్శించారు. అక్కడ జరుగుతున్న పార్కు సుందరీకరణ పనులను పర్యవేక్షించారు. పనులు నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా పార్కుల అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాన్ మంట..కాంగ్రెస్ సర్కార్ అలర్ట్

తెలంగాణ రాష్ట్రం తన 12వ ఆవిర్భావ దినోత్సవ వసంతంలోకి అడుగుపెడుతున్న వేళ హైదరాబాద్ పొలిటికల్ సర్కిల్స్‌లో ఒకే ఒక్కడి పేరు పెను తుఫానులా మారింది. ఆ పేరే ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్. నిన్నమొన్నటి వరకు కేవలం పొరుగు రాష్ట్ర నేతగా చూసిన పవన్ ఇప్పుడు తెలంగాణ రాజకీయ యవనికపై ఒక అగ్నిజ్వాలలా మారారు. ప్రొఫెసర్ కె. నాగేశ్వరరావు చేసిన సంచలన వ్యాఖ్యలు, ఆ తర్వాత చోటుచేసుకున్న హైడ్రామాలు, పవర్ ఫుల్ మంత్రుల సీరియస్ కౌంటర్లు ఇవన్నీ తెలంగాణ సమాజాన్ని ఒక్కసారిగా కుదిపేసాయి. అయితే, ఈ మొత్తం పొలిటికల్ సస్పెన్స్‌ను మైక్రోస్కోప్ కింద పెట్టి చూస్తే తెరపై కనిపిస్తున్న దృశ్యానికి, తెర వెనుక జరుగుతున్న అసలు కథకు నక్కకూ నాగలోకానికీ ఉన్నంత తేడా కనిపిస్తోంది!ఒకవైపు జనసేనాని తెలంగాణ గడ్డపై పాగా వేసేందుకు పక్కా వ్యూహంతో అడుగులు వేస్తుంటే మరోవైపు ఇక్కడి అధికార పీఠం ఆయన్ని ఎలాగైనా సరే అడ్డుకోవాలని సర్వశక్తులూ ఒడ్డుతోంది. కొందరు విశ్లేషకులు ఈ మంటకు తమ మాటలతో ఇంధనాన్ని అందిస్తున్నారు. ఈ పొలిటికల్ పవర్‌ప్లే నేపథ్యంలో తెలంగాణ ప్రజలు అసలు సత్యాన్ని, పొలిటికల్ గిల్లికజ్జాల వెనుక ఉన్న పరమార్థాన్ని తెలుసుకోవాల్సిన తరుణం ఆసన్నమైంది.రాజకీయాల్లో ఏదీ అనుకోకుండా జరగదు. ఈ వివాదం వెనుక కూడా ఒక బలమైన కాలక్రమం దాగి ఉంది. ఆ పరిణామాలను ఓసారి క్లిష్టంగా పరిశీలిద్దాం. వివరాలను గమనిస్తే, కేవలం ఆరు నెలల వ్యవధిలో పవన్ కళ్యాణ్ చుట్టూ తెలంగాణ రాజకీయాలు ఎంత వేగం గా మలుపులు తిరిగాయో స్పష్టమవుతుంది. డిసెంబర్ 2025లో కోనసీమ కొబ్బరి తోటల వివాదంలో ఆయన చేసిన వ్యాఖ్యలతో మొదలైన చిన్న చిచ్చు మే 2026 నాటికి ప్రొఫెసర్ నాగేశ్వరరావు విశ్లేషణలతో మరింత పెద్దదైంది. అయితే, ఆ వివాదం సర్దుమణిగినా జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు పవన్ నిర్వహించాలనుకున్న నవనిర్మాణ సభకు కాంగ్రెస్ సర్కార్ అనుమతి నిరాకరించడం అసలు సంక్షోభానికి దారితీసింది. పాలకుల అణచివేత ధోరణిని నిరసిస్తూ జూన్ 3న పవన్ కళ్యాణ్ చేసిన ఘాటు వ్యాఖ్యలు, ఇటు జనసైనికుల ప్రతిఘటనలతో ఈ టైమ్‌లైన్ రెండు రాష్ట్రాల పొలిటికల్ హీట్‌ను పీక్స్‌కు తీసుకెళ్లింది.రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రొఫెసర్ నాగేశ్వరరావు అంటే తెలియని వారుండరు. తన వాక్చాతుర్యంతో, గణాంకాలతో విశ్లేషణలు చేసే ఆయన ఈసారి పవన్ కళ్యాణ్ వ్యవహారంలో కాస్త హద్దులు దాటారనే విమర్శలు వచ్చాయి. జనసేన శ్రేణులు ఏపీలో ఆయనపై కేసులు పెట్టడం, ఇటు హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో మద్దతుదారుల మీటింగ్‌లు జరగడం చూస్తే వ్యవహారం ఎంత ముదిరిందో అర్థమవుతుంది. అయినప్పటికీ, ఒక సీనియర్ విద్యావేత్తగా ఆయన సమయస్ఫూర్తిని ప్రదర్శించారు. తప్పు ఎక్కడ జరిగిందో గ్రహించి, తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవడం ఆయన పరిణతికి అద్దం పట్టింది. తప్పును ఒప్పుకోవడానికి కూడా గుండెధైర్యం కావాలి, ఆ విషయంలో ప్రొఫెసర్‌ను అభినందించాల్సిందే. మంత్రి పొన్నం ప్రభాకర్ ఏమో పవన్ క్షమాపణ చెప్పాల్సిందే అని పట్టుబట్టారు. సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఒకటడుగు ముందుకు వేసి పవన్ సినిమాలు ఇక్కడ బ్యాన్ చేస్తాం అని హెచ్చరించారు. ఆఖరికి నవనిర్మాణ సభ కు పర్మిషన్ క్యాన్సిల్ చేశారు.ఈ పరిణామాలన్నీ చూస్తుంటే తెలంగాణ కాంగ్రెస్ నేతల్లో ఏదో తెలియని భయం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. పవన్ కళ్యాణ్ ఇక్కడ అడుగుపెడితే తమ ఓటు బ్యాంకు ఎక్కడ చీలిపోతుందోననే భయంతోనే ఈ స్థాయి ప్రతిఘటన ఇస్తున్నారని పొలిటికల్ కారిడార్స్‌లో టాక్ నడుస్తోంది. కానీ, ప్రజాస్వామ్య దేశంలో ఒక ప్రాంతంలో సభ పెట్టుకునే హక్కును కాలరాయడం రాజ్యాంగ స్ఫూర్తికే విరుద్ధం.ఈ మొత్తం పొలిటికల్ , ఇదంతా 2028 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందస్తు

## సందర్భం

రిహార్సల్ అని స్పష్టమవుతోంది. ఆవిర్భావ దినోత్సవం నాడు పవన్ సభ పెట్టాలనుకోవడం ఒక బలమైన పొలిటికల్ సిగ్నల్. ఏపీలో కూటమి సక్సెస్ ఫార్ములాను చూసిన కాంగ్రెస్ తెలంగాణలో రేపు బీజేపీ–జనసేన కూటమి తలెత్తితే తమ పీఠానికి ఎసరు వస్తుందని ముందే అలర్ట్ అయింది. మరోవైపు, పవన్ కళ్యాణ్‌కు రంగారెడ్డి జిల్లా శంకరపల్లిలో ఉన్న 10 ఎకరాల భూమి, కోడి చెరువు ఖీూ, బఫర్ జోన్ వివాదాలను తెరపైకి తెచ్చి ఆయన్ను డిఫెన్స్‌లో పడేయాలని కొన్ని సామాజిక వర్గాలు గట్టిగానే ట్రై చేస్తున్నాయి. పొలిటికల్ గెయిన్ కోసం ఏ చిన్న అవకాశాన్ని కూడా వదులుకోవద్దనే వ్యూహం ఇక్కడ స్పష్టంగా కనిపిస్తోంది .అయితే ఈ ఎపిసోడ్‌లో కొన్ని అబద్ధాలు చుస్తే ,ప్రతి తెలంగాణ సమస్యకూ ఆంధ్రులే కారణమని ఇంకా సెంటిమెంట్‌ను రగిల్చే ప్రయత్నం చేయడం చారిత్రకంగా తప్పు. పవన్ కళ్యాణ్ తెలంగాణ వ్యతిరేకి అని ముద్ర వేయడం .ఆయన ఎప్పుడూ ఇక్కడి ఉద్యమకారులను గౌరవిస్తూనే ఉన్నారు.వాస్తవాలు చూస్తే ,ప్రొఫెసర్ నాగేశ్వరరావు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవడంతో ఆ వివాదం అక్కడితో క్లోజ్ అయింది.భారత పౌరుడిగా, ఒక పార్టీ అధినేతగా పవన్ కళ్యాణ్‌కు తెలంగాణలో రాజకీయం చేసే సంపూర్ణ రాజ్యాంగ హక్కు ఉంది. తెలంగాణలో నేటికీ ఉన్న నిరుద్యోగం, అభివృద్ధి లేమికి స్థానిక పాలకులే జవాబు చెప్పాలి తప్ప, పక్క రాష్ట్ర నేతలను బూచిగా చూపించకూడదు.



చెప్పలేకే, ప్రజల దృష్టిని మళ్లించడానికి పవన్ కళ్యాణ్ అనే సెంటిమెంట్

**ఒకవైపు జనసేనాని తెలంగాణ గడ్డపై పాగా వేసేందుకు పక్కా వ్యూహంతో అడుగులు వేస్తుంటే మరోవైపు ఇక్కడి అధికార పీఠం ఆయన్ని ఎలాగైనా సరే అడ్డుకోవాలని సర్వశక్తులూ ఒడ్డుతోంది. కొందరు విశ్లేషకులు ఈ మంటకు తమ మాట లతో ఇంధనాన్ని అందిస్తున్నారు. ఈ పొలిటికల్ పవర్‌ప్లే నేపథ్యంలో తెలం గాణ ప్రజలు అసలు సత్యాన్ని, పొలి టికల్ గిల్లికజ్జాల వెనుక ఉన్న పర మార్థాన్ని తెలుసుకోవాల్సిన తరుణం ఆసన్నమైంది.రాజకీయాల్లో ఏదీ అనుకోకుండా జరగదు. ఈ వివాదం వెనుక కూడా ఒక బలమైన కాలక్ర మం దాగి ఉంది.**

12 ఏళ్ల ప్రత్యేక తెలంగాణలో ఆశించిన స్థాయిలో ఐటీయేతర పరిశ్రమలు, గ్రామీణ ఉపాధి ఎందుకు రాలేదు? తెలంగాణ జనజాగృతి పేరుతో విదేశాల నుండి వచ్చిన ఫండ్స్ లెక్కలు ఎక్కడ ఉన్నాయి?విపక్షాల రాజకీయ సభలను అణచివేయడం ప్రజాస్వామ్యయుతమేనా?తెలంగాణ ప్రజలు ఇక్కడ ఒక గమనించాల్సిన సూక్ష్మమైన అంశం ఉంది. గత పన్నెండేళ్లలో పది కాలాల పాటు బీఆర్‌ఎస్ పాలించింది, ఇప్పుడు రెండేళ్లుగా కాంగ్రెస్ నడుపుతోంది. మరి నిరుద్యోగ భృతి, వ్యవసాయ రుణమాఫీ, పోడు భూముల సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యాయా? ఈ ప్రశ్నలకు సమాధానం కార్డును వాడుకుంటున్నారనేది నగ్న సత్యం పాలకులను ప్రశ్నించడం వేరు, ప్రజలను ద్వేషించడం వేరు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల పనితీరు ను ఎండగట్టడం సర్వసాధారణం. కానీ ఇక్కడి నేతలకు పవన్ గొంతుక ఎక్కడ ప్రజల్లోకి వెళ్తుందోనన్న ఆందోళన పట్టుకుంది.ఈ పొలిటికల్ వార్‌లో నష్టపోతున్నది తెలంగాణ సామాన్య ప్రజానీకమే. పవన్ కళ్యాణ్ వివాదాన్ని హైలైట్ చేస్తూ ఇక్కడ జరగాల్సిన అసలు సిసలైన అభివృద్ధి చర్చను, నిరుద్యోగ సమస్యను, రైతుల ఆత్మహత్యలను పాలక పక్షం స్క్రీన్ అవుట్ చేస్తోంది.రాజకీయాల్లో శత్రుత్వాలు సహజం కానీ ప్రజాస్వామ్య వ్యవస్థలనే శత్రువులుగా మార్చడం ఏ ప్రభుత్వానికైనా ముప్పు తెచ్చిపెడుతుంది. ప్రొఫెసర్ నాగేశ్వరరావు గారు తప్పు దిద్దుకున్నారు, పవన్ తన వైఖరిని స్పష్టం చేశారు. ఇకనైనా తెలంగాణ నేతలు ఈ పొలిటికల్ గిల్లికజ్జాలు మానేసి రాష్ట్రానికి కావలసిన అసలైన పరిశ్రమలు, ఐటీ రంగాన్ని జిల్లాలకు విస్తరించడం, యువతకు ఉద్యోగాలు కల్పించడం అనే అసలు అజెండా పై దృష్టి పెట్టాలి. అదే నిజమైన తెలంగాణ సెంటిమెంట్‌కు ఇచ్చే గౌరవం!

డా .సూర్యదేవర రామకృష్ణ
9490754169



# 2027లో కచ్చితంగా పాదయాత్ర చేస్తా..

**పెద్దలతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటాం**

**ఈలోపు ఫిట్ అవ్వాలని చూస్తున్నా..**

**మా పార్టీ గుర్తు కారు.. ఎప్పుడు గేర్ మార్చాలో మాకు తెలుసు**

**ఇంటికొస్తే బిర్యానీ పెడతాం కానీ.. పెత్తనం చేస్తానంటే ఊరుకోం..**

**పవన్ కల్యాణ్ వ్యాఖ్యలకు కేటీఆర్ స్ట్రాంగ్ కౌంటర్**

**హైదరాబాద్ :** వచ్చే ఏడాది పాదయాత్ర చేస్తానని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నకు ఈ మేరకు ఆయన సమాధానమిచ్చారు. పాదయాత్ర మొదలయ్యేలోపు ఫిట్ అవ్వాలని చూస్తున్నానని చమత్కరించారు.వచ్చే ఏడాది పాదయాత్ర ఎప్పుడు అనేది పార్టీ నిర్ణయిస్తుందని కేటీఆర్ తెలిపారు. 2027లో కచ్చితంగా పాదయాత్ర ఉంటుందని పునరుద్ఘాటించారు. ఎక్కడి నుంచి ఎక్కడికి, ఏ టైమ్‌లో పాదయాత్ర చేయాలనే దానిపై పార్టీలో పెద్దలతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు.మా పార్టీ గుర్తు కారు.. ఎప్పుడు గేర్ మార్చాలో మాకు తెలుసు అని మరో ప్రశ్నకు కేటీఆర్ సమాధానమిచ్చారు. మా నాయకత్వం, మా పార్టీ, మా సర్ తయారు చేసిన నాయకులు చాలు రేవంత్ రెడ్డి స్థాయికి అని తెలిపారు. కేసీఆర్ ఇప్పుడే అవసరం లేదని అన్నారు. ఆయన మా తురుపు ముక్క.. ఆయన ఎప్పుడు రావాలో.. ఎలా రావాలో.. ఏం చేయాలో.. ఆయన నిర్ణయించుకుంటారని అన్నారు. ఆయన టైమ్‌కు ఆయన వస్తారని అన్నారు. ఆయన తెలంగాణ ఓజీ అని అన్నారు. తెలంగాణపై ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు దేశభక్తి, పోరాటాల గురించి మేం పవన్ కల్యాణ్ దగ్గర నేర్చుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు. దేశంలో ఎవరైనా ఎక్కడైనా పార్టీ పెట్టుకోవచ్చని తెలిపారు. జనసేన కొత్తగా తెలంగాణ పోటీ చేసేది ఏముందని అన్నారు. 2023 ఎన్నికల్లో బీజేపీతో కలిసి తెలంగాణలో పవన్ పోటీ చేశారని గుర్తుచేశారు. పవన్ కల్యాణ్‌ను ఎవరూ అడ్డుకోలేదని.. ప్రజలే అడ్డుకున్నారని ఆయన స్పష్టం చేశారు. ప్రాంతీయ వాదం ఉగ్రవాదం కంటే ప్రమాదమని పవన్ కళ్యాణ్ అంటున్నాడని కేటీఆర్ అన్నారు. మరి పొట్టి శ్రీరాములు మద్రాస్ నుంచి ఆంధ్ర వేరుపడాలని 58 రోజుల పాటు ఆత్మబలిదానం చేసుకున్నారు కదా అది కూడా ప్రాంతీయ వాదం అంటారా అని ప్రశ్నించారు. ప్రాంతీయ వాదం అంటే తెలంగాణకి రావాల్సిన పెట్టుబడులు గుజరాత్‌లో పెట్టుకున్నారు.. మరి జాతీయ వాదం ముసుగులో చేస్తున్న ఆర్థిక ప్రాంతీయ వాదం కరెక్టేనా అని నిలదీశారు. ప్రధాని మోదీ కేవలం గుజరాత్‌కు పీఎంగా వ్యవహరించడం కరెక్టేనా అని ప్రశ్నించారు.తెలంగాణ ఏర్పడితే 11 రోజులు అన్నం తినలేదని గతంలో పవన్ కల్యాణ్ అన్నారని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ ఆవిర్భావం రోజు హైదరాబాద్‌కు వచ్చి సభ పెడతానంటే ఎలా అని ప్రశ్నించారు. దేశభక్తి గురించి పవన్ కల్యాణ్ మాకు నేర్పించాల్సిన అవసరం లేదని తెలిపారు. తెలంగాణ భూమిపుత్రుల జాగీరే అని పేర్కొన్నారు. నటుడిగా అభిమానిస్తాం.. సోదరుడిగా ఇంటికి వస్తే బిర్యానీ పెడతాం కానీ.. మా రాజకీయాల్లో పెత్తనం చేస్తామంటే ఊరుకోమని హెచ్చరించారు. మొన్ననే అంత కష్టపడి విడిపోయాం కదా.. మళ్లీ మీ పెత్తనం ఎందుకు అని నిలదీశారు. కడుపులో కత్తులు పెట్టుకుని.. పెదవులపై చిరునవ్వులు పెట్టుకునే తెలివితేటలు తనకు లేవని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అందుకే తనకు అహంకరమని అంటారేమో అని తెలిపారు. నాకు అహంకారమని అంతా ఎందుకు అనుకుంటారని కచ్చితంగా ఆలోచిస్తుంటానని కేటీఆర్ తెలిపారు. అయితే కొంతమందికి కొన్ని కొన్ని మ్యాన్యుఫ్యాక్షరింగ్ డిఫెక్ట్ ఉంటాయని అన్నారు. అలాగే తనకు బాడీ లాంగ్వేజ్ సమస్య ఉందని తెలిపారు. అందుకే నవ్వుతూ మాట్లాడమని మిత్రులు చెబుతుంటారని.. కానీ అలా లేని నవ్వు తెచ్చుకుని నాకు మాట్లాడటం రాదని చెప్పారు. తెలంగాణ వాడిని కదా.. కడపులో కత్తులు, పెదవులపై చిరునవ్వులు పెట్టుకునే తెలివితేటలు తనకు లేవని స్పష్టం చేశారు.కొన్ని సందర్భాల్లో నిజం నిక్కచ్చిగా చెబితే ఎవరికీ నచ్చదని కేటీఆర్ తెలిపారు. నేను ఎక్కడ అహంకారం చూపించానో.. ఒక ఉదంతం చూపించమంటే ఎవరూ చెప్పరని అన్నారు. కానీ నీకు అహంకారం ఎక్కువ అని అంటారని అన్నారు. ఉన్నది ఉన్నట్టు మాట్లాడితే ఎవరికీ నచ్చదు కదా అందుకే అహంకారం అనుకుంటున్నారని పేర్కొన్నారు. వాళ్ల మాటలు నాకు కూడా అలవాటైపోయాయని చెప్పారు.



### రాష్ట్ర అప్పులపై చర్చకు సిద్ధమా.. సీఎం రేవంత్ రెడ్డిని నిలదీసిన కేటీఆర్

రాష్ట్రంలో ఆర్థిక విప్లవాన్ని తీసుకొచ్చింది బీఆర్‌ఎస్ ప్రభుత్వం అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ హయాంలో తెలంగాణ అభివృద్ధిలో నంబర్‌వన్‌గా ఎదిగిందని పేర్కొన్నారు. తెలంగాణ కంటే ఎక్కువ అభివృద్ధి ఏ రాష్ట్రంలో జరగలేదని స్పష్టం చేశారు. అమలు కాని హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలిచ్చి కాంగ్రెస్ మాట తప్పిందని అన్నారు. రెండేళ్లుగా ప్రభు త్వ ఆదాయం పతనమవుతోందని తెలిపారు. కరోనా కంటే డేంజర్ కాం గ్రెస్ పార్టీ అని ప్రజలకు అర్థమైందని అన్నారు. ఆర్థిక పరిస్థితి బాగోలేదం టూనే ప్రభుత్వ ప్రకటనల కోసం కోట్లు ఖర్చు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర అప్పులపై కాంగ్రెస్ అసత్య ప్రచారం చేస్తుందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో చేసిన అప్పు రూ. 2.8 లక్షలు మాత్రమేనని తెలిపారు. రెండున్నరేళ్లలో కాంగ్రెస్ పార్టీ రూ. 4లక్షల కోట్ల అప్పులు చేసిందని పేర్కొన్నారు. అప్పులు చేడయంలో రేవంత్ ప్రభుత్వం రికార్డులు సృష్టిస్తోందని విమర్శించారు. అప్పు చేసి తీసుకొచ్చిన ఈ డబ్బంతా ఎక్కడికి పోతుందని ప్రశ్నించారు.బీఆర్‌ఎస్ చేసిన అప్పులు తీరుస్తున్నామని కాంగ్రెస్ చెబుతున్నది కాకిలెక్కలు అని కేటీఆర్ అన్నారు. ఏడాది కాలంలో రూ. 29వేల కోట్ల అప్పు మాత్రమే తీర్చారని తెలిపారు. నెలకు రూ. 6వేల కోట్ల అప్పు తీరుస్తాన్నమనేది అబద్ధమని స్పష్టం చేశారు. రూ. 2వేల కోట్లే చెల్లిస్తున్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ వల్ల తెలంగాణకు ముప్పు పొంచి ఉన్నదని హెచ్చరించారు. రాష్ట్ర అప్పులపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చలకు సిద్ధమని స్పష్టం చేశారు.

# సొంత పెత్తనం...లెక్కలేనితనం

## ఇక్కడ 'ఐసీడీఎస్'లో ఇష్టారాజ్యం

**వాస్తవం - ఉమ్మడి ఖమ్మం ప్రతినిధి**

ఆ మారుమూల అటవీప్రాంతంలో 'ఆమె' సొంత పెత్తనంతో చేసిన పని ప్రభుత్వం వైఫల్యాన్ని ఎత్తిచూపినట్లయింది... తన గొప్పతనం ప్రదర్శించుకునే రీతిలో ఆమె క్రమశిక్షణరాహిత్యంతో వ్యవహరించిన విషయం తెలుసుకున్న ఉన్నతాధికారులే నోరెళ్లబెట్టాల్సిన పరిస్థితి తలెత్తింది... ఈ వ్యవహారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 'ఐసీడీఎస్' దుస్థితికి అద్దం పడుతోంది... సంచలనం సృష్టిస్తున్న ఈ వ్యవహారంపై సేకరించిన వివరాలిలా ఉన్నాయి...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు - పాల్వంచ మండలాల సరిహద్దు అటవీ ప్రాంతంలోని వలస ఆదివాసీల గ్రామం రాజీవ్ నగర్‌లో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఆ గ్రామంలోని చిన్నారులకు పౌష్టికాహారం అందకపోతుండటంతో తీవ్ర పోషకలోపాలతో బాధపడుతున్న దుస్థితి ఏర్పడింది.

ఈ దుస్థితి గురించి సీనియర్ జర్నలిస్ట్ నాగిరెడ్డి ఐసీడీఎస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన అధికారులు అక్కడ ప్రత్యేక అంగన్వాడీ కేంద్రం ఏర్పాటుచేశారు. ఈ నేపథ్యంలో దాదాపు పదేళ్ల తర్వాత ఆ గ్రామంలో అంగన్వాడీ కేంద్రానికి వసతి ఏర్పాటుచేసేందుకు ఇటీవల ఓ ప్రవాస భారతీయ సంస్థ ముందుకొచ్చింది. దీని గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లి, తగిన అనుమతులు, నిబంధనల ప్రకారం ఆ వసతి ఏర్పాటుచేయాల్సిన అవసరముంది. ఎలాంటి అనుమతులు, నిబంధనల జోలికి కూడా వెళ్లకుండా ఆ వసతి నిర్మాణానికి స్థానిక ఐసీడీఎస్ అధికారులే అనుమతులిచ్చేసినట్లుగా తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో పాక్షిక పక్కా వసతి నిర్మాణం పూర్తి చేసిన ఆ సంస్థకు చెందిన ప్రతినిధులు ఆ వసతిని స్థానిక (బూర్గంపాడు ప్రాజెక్ట్) అధికారులకు అప్పగించారు. ఇదంతా ఒకెత్తయితే ఆ వసతి ప్రారంభోత్సవం పేరుతో సీడీపీఓ రేవతి వ్యవహరించిన తీరు వివాదానికి కారణమైంది. జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నుంచి తగిన అనుమతులు తీసుకుని మరీ ప్రోటోకాల్ నిబంధనల



ఓ ప్రవాస భారతీయ సంస్థ నిర్మించిన అంగన్వాడీ వసతి

ప్రకారం ప్రారంభోత్సవం చేయించాల్సిన అవసరముంది. కానీ ఇవేమీ పట్టనట్లు స్థానిక బూర్గంపాడు సీడీపీఓ రేవతి తన పేరుతో శిలాఫలకం ఏర్పాటు చేయించి మరీ తానే స్వయంగా ప్రారంభోత్సవం చేసేశారు. సర్వీస్ నిబంధనలకు పూర్తి విరుద్ధంగా బూర్గంపాడు సీడీపీఓ రేవతి వ్యవహరించిన తీరు ఉన్నతాధికారుల దృష్టికి కూడా వెళ్లినట్లు సమాచారం. ఈ నిబంధనల ఉల్లంఘనల వ్యవహారంలో ఇప్పటివరకు ఉన్నతాధికారులు సీడీపీఓ మీద సరైన చర్యలు తీసుకోకపోవడం మరింత హాస్యాస్పదంగా మారింది. ఒక సీడీపీఓ తన పరిధి దాటి ఓ ప్రైవేటు సంస్థకు స్వయంగా అనుమతులు ఇవ్వడం, ఆ తర్వాత కూడా ప్రోటోకాల్ నిబంధనల ప్రకారం ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులకు కనీసం సమాచారం కూడా ఇవ్వకుండా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించిన తీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అందులో సీడీపీఓ సొంతంగా తన పేరుతో శిలాఫలకం ఏర్పాటు చేయించుకుని మరీ అతిథిగా ప్రారంభోత్సవం చేయడం తీవ్రమైనదిగా తెలుస్తోంది. ఈ వ్యవహారంపై రాష్ట్ర, జిల్లా స్థాయి ఉన్నతాధికారులు వెంటనే స్పందించి బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది వేచి చూడాలి మరి...

------

### కలెక్టర్ ఆదేశాల మేరకు సీడీపీఓ రేవతికి మెమో జారీ చేశాం

**: డీడబ్ల్యుఓ స్వర్ణలత లెనినా**

----------------------

ఓ ప్రైవేటు సంస్థ నిర్మించిన ఇచ్చిన అంగన్వాడీ వసతి ప్రారంభోత్సవం



ప్రారంభిస్తున్న సీడీపీఓ రేవతి (ఫైల్ ఫొటో...)




ప్రారంభోత్సవ శిలాఫలకంపై సీడీపీఓ రేవతి పేరు

విషయంలో ఐసీడీఎస్ బూర్గంపాడు సీడీపీఓ రేవతికి మెమో జారీ చేసినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలతలెనినా తెలిపారు. ఈ అంశంలో జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని ఆమె వివరించారు.

# కన్నెర్రజేసిన సింగరేణి కార్మికులు

## సింగరేణివ్యాప్తంగా మెడికల్ బోర్డు కోసం నిరసన

**మంచిర్యాల: జూన్ 3:** సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహించి అన్‌ఫిట్ అయిన కార్మికుల పిల్లలకు వెంటనే ఉద్యోగాలివ్వాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సింగరేణి ఏరియాల్లో టీబీజీకేఎస్, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం పెద్దఎత్తున కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌లో జరిగిన కార్యక్రమంలో టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి మాట్లాడుతూ.. సింగరేణిలో అవినీతి, అక్రమాలు, కుంభకోణాలపై సీబీ ఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సింగరేణి వ్యాప్తంగా 40నుంచి 50లక్షల టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని, లేని బొగ్గుకు ఐటీ, సీఎస్ఆర్ యా జమాన్యం చెల్లించిందని మండిపడ్డారు. సింగరేణికి విద్యుత్తు పరిశ్రమలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుమారు




రూ.54వేల కోట్ల బకాయిలు ఉన్నాయని, అవి చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని ధ్వజమెత్తారు. దీంతో కార్మికులకు జీతాలు చెల్లించడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్, పెద్దపల్లి జిల్లా గోదావరిఖని, జయశంకర్ భూపాలపల్లి, కొత్తగూడెం, మణుగూరులో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనలు తెలిపారు. అనంతరం గనుల మేనేజర్లకు వినతిపత్రాలు అందజేశారు.

### రామగుండం 1 ఏరియాలోనే అన్ని గనులు మరియు డిపార్ట్మెంట్ల యందు

### నిరసన

ఈ కార్యక్రమాల్లో వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి ,నూనె కొమరయ్య, వడ్డేపల్లి శంకర్ , చెల్పూరి సతీష్ ,పోలాడి శ్రీనివాస రావు ,ముదుంపల్లి రాజేశం, దూట శేషగిరి ,కొండ్ర అంజయ్య, పల్లె సురేందర్ ,ఉప్పులేటి, జనగామ మల్లేష్, తిరుపతి ,వాసార్ల జోసెఫ్ , అప్సర్ పాషా ,అడ్డగట్ల గోపి , పర్లపల్లి అభిషేక్, దిడ్డి లక్ష్మణ్ , మురళి ,పుప్పాల రవీందర్ , రెహమాన్ ,కొయ్యడ మల్లేష్ ,పులిపాక శంకర్ ,మహేందర్ రెడ్డి , వంశీ , నూతి రాజ్ కుమార్ ,భాస్కర్ రాజు,





దేవేందర్ ,నరేష్, అంబటి శ్రీనివాస్,నరేష్,శ్రావణ్,వంశీ,గడ్డి శ్రీను, చొప్పరి కుమార్ ,రాజేందర్, రామగిరి, అంకుల్ సునీల్ పాల్గొన్నారు.

# అత్యాధునిక వైద్య పరిశోధనల కేంద్రంగా హైదరాబాద్




● అవకాశాలను అందిపుచ్చుకునేలా... సవాళ్లను ఎదుర్కొనేలా "ఎకో సిస్టం" అభివృద్ధి

● బయో టెక్నాలజీ రంగంలోనూ గ్లోబల్ లీడర్‌గా తీర్చిదిద్దుతాం

'థెరానిమ్ బయోలాజిక్స్' మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటి ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు




**క్యాన్సర్, ఇతర అరుదైన రోగాలను నయం చేసే బయోలాజిక్స్, వ్యాక్సిన్లు, సెల్ అండ్ జీన్ థెరపీ వంటి అత్యంత అధునాతన వైద్య పరిశోధనలకు ప్రధాన కేంద్రంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దేందుకు ప్రణాళికా బద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. పరిశోధన దశ నుంచి కమర్షి యల్ ప్రొడక్షన్ దాకా అవసర మైన అన్ని సదుపాయా లను ఒకే చోట కల్పించేలా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన "ప్రపంచ స్థాయి ఎకో సిస్టమ్"ను అభివృద్ధి చేసేలా సమగ్ర కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నామన్నారు.**

**వాస్తవం:హైదరాబాద్:**

క్యాన్సర్, ఇతర అరుదైన రోగాలను నయం చేసే బయోలాజిక్స్, వ్యాక్సిన్లు, సెల్ అండ్ జీన్ థెరపీ వంటి అత్యంత అధునాతన వైద్య పరిశోధనలకు ప్రధాన కేంద్రంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. పరిశోధన దశ నుంచి కమర్షియల్ ప్రొడక్షన్ దాకా అవసరమైన అన్ని సదుపాయాలను ఒకే చోట కల్పించేలా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన "ప్రపంచ స్థాయి ఎకో సిస్టమ్"ను అభివృద్ధి చేసేలా సమగ్ర కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నామన్నారు. సంగారెడ్డి జిల్లా హత్నూరా మండలం బోర్పట్ల గ్రామంలో రూ.1200 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన 'థెరానిమ్ బయోలాజిక్స్' మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీని బుధవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఫార్మా రాజధాని హైదరాబాద్ ను బయో టెక్నాలజీ రంగంలోనూ గ్లోబల్ లీడర్ గా మార్చేందుకు తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. రాబోయే రోజుల్లో బయోటెక్నాలజీ రంగంలో రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అడ్వాన్స్‌డ్ జెనెటిక్స్ వంటి సాంకేతికతలు విప్లవాత్మక మార్పులు తీసుకొస్తాయన్నారు. ఫలితంగా వచ్చే అవకాశాలను అందిపుచ్చుకునేలా... తలెత్తే సవాళ్లను అధిగమించేలా... దిగ్గజ కంపెనీల పెట్టుబడులను ఆకర్షించేలా వ్యూహాత్మక అడుగులు వేస్తున్నామన్నారు. లైఫ్ సైన్సెస్ పాలసీ, వన్ బయో హబ్, గ్రీన్ ఫార్మా సిటీ, లైఫ్ సైన్సెస్ హబ్ తదితర విప్లవాత్మక అడుగులు లైఫ్ సైన్సెస్ రంగంలో "మేడ్ ఇన్ తెలంగాణ" బ్రాండ్ ను మరింత విశ్వవ్యాప్తం చేసేందుకు దోహదపడతాయన్నారు. ఓ వైపు లైఫ్ సైన్సెస్ పరిశ్రమలకు అవసరమయ్యే మౌలిక సదుపాయాలు కల్పిస్తూనే... మరోవైపు వారికి కావాల్సిన "రెడీ టూ వర్క్ ఫోర్స్"ను తయారు చేసే బృహత్తర బాధ్యతను తాము తీసుకున్నామన్నారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని దిగ్గజ ఫార్మా కంపెనీలకు పిలుపునిచ్చారు. తెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా మార్చే ప్రయాణంలో 'థెరానిమ్ బయోలాజిక్స్' మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ మరొక కీలక మైలురాయి అని... పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని మంత్రి శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు. క్యాన్సర్, ఇతర ప్రాణాంతక వ్యాధుల చికిత్సకు సంబంధించిన ఔషధాలను ఇక్కడ ఉత్పత్తి చేసి... యూఎస్ సహా పలు దేశాలకు ఎగుమతి చేయనున్నట్టుగా వివరించారు. ఈ ప్లాంట్ ద్వారా... కొత్తగా సుమారు1500 మందికి పైగా ఉపాధి లభిస్తుందన్నారు. కార్యక్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహా, టీజీఐఐసీ ఛైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, కంపెనీ ప్రతినిధులు కె. నిత్యానంద రెడ్డి, డా. మదన్ మోహన్ రెడ్డి, డా. శాతకర్ణి ఎమ్., డా. ఐ.ఎస్.ఆర్. రావు, సనత్ ఛట్టోపాధ్యాయ, దేవ్ మరాల్డో తదితరులు పాల్గొన్నారు.

# పోటీ పడాల్సింది అభివృద్ధిలో

**పవన్‌పై టీ-నేతల వ్యాఖ్యలు సరికాదు**

**ఏ ప్రాంతానికి ఎవరేం చేశారో ప్రజలకు తెలుసు**

**ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టడం ఇంకానా?**

**అమెరికా, ఆస్ట్రేలియా, యూకేలోనూ తెలుగువారు రాజ్యాంగ పదవుల్లో ఉన్నారు**

**ప్రజల మధ్య విభేదాలు తేవడం సరికాదు**

**మీడియా సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబు**



**అమరావతి, జూన్ 3 :** ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై తెలంగాణ నేతలు చేసిన వ్యాఖ్యలు సరికాదని సీఎం చంద్రబాబు అన్నారు. ఏదిపడితే అది మాట్లాడి లేనిపోని సమస్యలు సృష్టించడం తగదన్నారు. బుధవారం సచివాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సీఎం మాట్లాడారు. తెలంగాణలో పవన్ సభకు అనుమతి ఇవ్వకపోవడం, ఆయనపై తెలంగాణ నాయకులు విమర్శలు చేయడంపై సీఎం స్పందించారు. విభజన జరిగి 12 ఏళ్లయిందని, ఇప్పుడు కొందరు తెలంగాణ నాయకులు విద్వేషాలు రెచ్చగొట్టాలనుకుంటే సాధ్యం కాదని అన్నారు. ఏ ప్రాంతానికి ఎవరేం చేశారో ప్రజలకు బాగా తెలుసని వ్యాఖ్యానించారు. తాను తమిళనాడులో ఎన్నికల ప్రచారానికి వెళ్లానని, అక్కడికి ప్రస్తుత కర్ణాటక సీఎం డీకే శివకుమార్ కూడా వచ్చారని, ఎవరూ ఎవరినీ నియంత్రించలేరని అన్నారు. "తెలంగాణలో కాంగ్రెస్ పార్టీతో పాటు బీఆర్ఎస్ ఉంది. బీఆర్ఎస్ కూడా నేషనల్ పార్టీనే కదా. ఏపీలో శాఖలు కూడా పెట్టారు. మరి ఇప్పుడు ఎందుకు ఇలా మాట్లా డుతున్నారో అర్థం కావడం లేదు. అమెరికా, ఆస్ట్రేలియా, యూకేలో తెలుగువారు రాజ్యాంగ పదవుల్లో ఉన్నారు. అక్కడ ఉండే రాజ్యాంగం ప్రకారం పనిచేస్తున్నారు. అభివృద్ధి, ప్రజాసేవలో పోటీ పడాలి. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి. ప్రజలకు మంచి చేయ డంలో పోటీ పడాలి కానీ ప్రజల మధ్య విభేదాలు తేవడం సరికాదు. రెండు ప్రాం తాల్లోనూ అభివృద్ధి జరగాలి. అనవసరంగా వివాదాలు సృష్టించడం ఎవరికీ మంచిది కాదు" అని సీఎం అన్నారు.

మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190
జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Regd.No. 914/2015
JSS
Journalists Sankshema Sangam
JOURNALISTS SANKSHEMA SANGAM
TELANGANA ANDHRAPRADESH
TRADE UNION



మానసాని కృష్ణా రెడ్డి , జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110